క్లుప్తంగా

వెండి కవచానికి విరాళం



విరాళం అందజేస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి: పట్టణంలో తెట్టు వద్ద వెలసి ఉన్న ప్రసిద్ధ శ్రీనల్లగంగమ్మ ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన శ్రీపతి, హేమంత్, జయప్రకాష్ తరఫున పట్టణానికి చెందిన విజకుమారి రూ.26,414ను విరాళంగా అందజేశారు. ఆదివారం ఆలయానికి విచ్చేసి ఆలయ చైర్మన్ కంఠా రమేష్‌ను కలసి ఈ మొత్తాన్ని అందజేశారు. అమ్మవారికి వెండి కవచానికి ఈ మొత్తాన్ని వినియోగించాలని వారు ఈ సందర్భంగా కోరారు. చైర్మన్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు పోతురాజు నారాయణ, కొట్టి అనిల్, ప్రదీప్, దిలీప్ కుమార్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

ఏర్పేడు: ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఈడీఓ గిడ్డయ్య ఆదివారం తెలిపారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

రోడ్లకు మరమ్మతులు



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాల గ్రామంలోని వీధుల్లోని గుంతలకు మట్టిని తోలి సర్పంచ్ రమణమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నలగోపాల్ రెడ్డి మరమ్మతులు చేపట్టారు. గ్రామంలోని వీధులు గుంతలు తేలడంతో వర్షం పడితే రొచురొచ్చుగా తయారు అవుతుండడంతో సర్పంచ్ రమణమ్మ స్పందించారు. మట్టిని తోలి గుంతలను పూడ్చించారు. సిమెంట్ రోడ్డుపై ఉన్న మట్టిని బుల్‌డోజర్‌తో తొలగింపజేశారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

వగత్తూరు సర్పంచ్ మృతి

కేవీబీపురం: మండలంలోని వగత్తూరు గ్రామ సర్పంచ్ పాళమంగళం కాటమ్మ అనారోగ్యంతో ఆదివారం వేకువజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆయన తనయుడు సుమన్‌కుమార్ ఆగ్రామానికి చేరుకున్నారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. ఇంకా పలువురు నాయకులు, అధికారులు ఆమె మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలియజేశారు.



కాటమ్మ (ఫైల్)

యానాదివెట్టు మాజీ సర్పంచ్ మృతి

వరదయపాలెం: మండలంలోని యానాదివెట్టు పంచాయతీ మాజీ సర్పంచ్ గుజ్జల పూడి ముని వెంకట కృష్ణమ నాయుడు(73) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి పలు పార్టీల నాయకులు సంతాపం తెలియజేశారు.



వెంకట కృష్ణమ నాయుడు (ఫైల్)


నియామకం

వరదయపాలెం: ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీగా మండలంలోని కంతెరపాలెంకు చెందిన ఎస్.తులసీరామ్ నియమితులయ్యారు. ఆదివారం సూళ్లూరుపేటలో జరిగిన జిల్లా చేనేత కార్మిక సదస్సు ఈమేరకు ఈ పదవిలో నియమించారు. ఆయన మాట్లాడుతూ తన నియామానికి సహకరించిన దేవాంగ సంక్షేమ సంఘం డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.




తులసీరామ్

యూటీఎఫ్ కార్యవర్గం



త్యాగరాజు



చంద్రయ్య

సత్యవేడు: యూటీఎఫ్ పట్టణ నూతన అధ్యక్షుడిగా ఓ.త్యాగరాజు, ప్రధాన కార్యదర్శిగా డి.చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఏఎస్ఎం యూపీ స్కూల్ ఆవరణలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరిని ఎన్నుకున్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

సత్యవేడు: నియోజవర్గ కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా హాజరై, ప్రజాప్రతినిధులు, అంబేడ్కర్ సంఘం నాయకులతో కలసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగంలోని ముఖ్య అంశాలు, చట్టాలను వివరించారు. భారతీయుల ఐక్యతలో రాజ్యాంగానిదే కీలక పాత్ర అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని కాపాడాలని తెలిపారు. రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కలగాలన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే ఉత్తమమైందిని తెలిపారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బందెల బాలయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, వైస్ ఎంపీపీలు వెంకటరత్నం, గురుప్రసాద్, సచివాలయ కమిటీ మండల అధ్యక్షుడు బి.సోమశేఖర్, వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు కె.శ్యాంప్రసాద్ రెడ్డి, అంబేడ్కర్ కమిటీ నాయకులు ఎంపీ రవి, జోసఫ్, ఈ.గోవిందస్వామి, పళని, కృష్ణయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళ సభ్యురాలు మస్తానీ, ఎంపీటీసీ సభ్యుడు కె.బాలయ్య, కె. శెల్వి, రమణ, పునిదకుమార్, సర్పంచులు శేఖర్, గోవిందస్వామి, పి. రూబెన్, సన్యాసయ్య తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనం: రాజ్యాంగ దివాస్‌ను ప్రతి పౌరుడూ జరుపుకుని, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ అంబేడ్కర్‌ను స్మరించుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. ఆదివారం నారాయణవనంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లను పంచిపెట్టారు. ఆదిమూలం మాట్లాడుతూ ఆంగ్రేయుల పాలన నుంచి విముక్తి పొంది నేడు ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదుగుతున్న మనకు మూలం రాజ్యాంగమే అని పేర్కొన్నారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, నాయకులు అన్నాదొరై, చిన్నదొరై, ఊరప్ప, మణిరెడ్డి, నాగురు, రవి, శంకరయ్య, ఏలుమలై, నాదమునిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండలంలో డీకే పాళ్యం, పాలమంగళం, బ్రాహ్మణతాంగాళ్, ఎరికంబట్టు, వీకే పాళ్యంలలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి దళిత నాయకులు నివాళులర్పించారు.



నారాయణవనంలో రాజ్యాంగ దివాస్‌లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

స్వేచ్ఛ, సమానత్వం మూలస్తంభాలు

శ్రీకాళహస్తి: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగల మూలస్తంభాలని న్యాయవాదులు రాజేశ్వరరావు, రమేష్‌బాబు తెలిపారు. జాతీయ న్యాయసేవా, భారత రాజ్యాంగా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు న్యాయచట్టాలపై పట్టణంలోని హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ న్యాయ దినోత్సవం, భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం ఏటా ఒకేరోజు జరుపుకుంటారన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసర సరుకులను అందజేశారు. సంస్థ వ్యవస్థాపకుడు మునీర్‌బాషా, సభ్యులు కంఠా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు ఆదర్శం

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రపంచ దేశాలకు భారత దేశ ప్రజాస్వామ్య రాజ్యాంగం ఆదర్శమని ఎంపీడీఓ నరసింహరావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగం దినోత్సవాన్ని ఏఎంసీ చైర్మన్ సంధ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. కంచనపుత్తూరు మాజీ సర్పంచ్ గెడితొట్టిగురవయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు గురునాథం, నెలటూరురవి, సీపీఐ మండల కార్యదర్శి ధర్మయ్య, సీపీఎం నాయకులు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే పల్లమాల గ్రామంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు జొన్నల గోపాల్‌రెడ్డి, సంజీవయ్య, చిరంజీవి పూల మాల వేసి నివాళులు అర్పించారు.



సత్యవేడు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ఏర్పేడులో..

ఏర్పేడు: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏర్పేడులోని అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు అంబేడ్కర్ సేవలను కొనియాడారు. సంఘం నాయకులు వాసు, శంకరయ్య, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ప్రజలకు స్వీట్లు పంచి పెట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు,రైతు సంఘం అధ్యక్షుడు చిన్నదొరై, ఎంపీపీ సింధూ శ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి, నాయకులు దేశప్పన్, దేశన్, చిరంజీవి, ఉదయ కుమార్ రెడ్డి, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను నెరవేరుద్దాం

శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్‌అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు అందురూ నడుం కట్టాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ రాజ్యాంగం బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన గొప్ప వరమే కాదు దేశాన్ని సరైన మార్గంలో నిలుపుతున్న దిక్సూచి అన్నారు. నాయకులు చందమామల కోటయ్య, గంధం మణి, పులి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బీఎన్‌కండ్రిగ: పల్లమాలలో అంబేడ్కర్‌కు నివాళి



నారాయణవనం: డీకే పాళ్యంలో..

రేణిగుంట: మండలంలోని జీపాళెంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేడ్కర్ స్టార్ కృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ దళిత, బహుజనులు ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారాన్ని సాధించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అన్నారు. బహుజన సంఘం నాయకులు రాజ, సాంబశివ, సుబ్రమణ్యం, సుబ్బరామయ్య, లోకేష్, మహేశ్వరి, రోజ, సుబ్బరత్న, ఉషారాణి, గాయత్రి పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి: సరుకులు అందజేస్తున్న న్యాయవాదులు



ఏర్పేడు: అంబేడ్కర్‌కు నివాళి




శ్రీకాళహస్తి: ప్రజా సంఘాల నాయకుల నివాళి



రేణిగుంట మండలం జీపాళెంలో..

ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందడి





కీళపూడిలో విశేషాలంకరణలో జలకంఠేశ్వర స్వామి, నాగలాపురంలో జ్వాలాదీపం

పిచ్చాటూరు: మండలంలోని శివాలయాలకు ఆదివారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. ప్రధానంగా రామగిరి శ్రీవాలీశ్వర స్వామి ఆలయం, కీళపూడి శ్రీజలకంఠేశ్వరాలయం, నీరువాయిలోని నీలకంఠేశ్వరాలయంలో భక్తుల సందడి కనిపించింది. సాయంత్రం రామగిరి కొండపైకి చేరుకొని భక్తులు దీపాలు వెలిగించారు. ఆలయాల్లో ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం మహాదీపారాధనతో స్వామి వారిని కొలిచారు. కీళపూడి జలకంఠేశ్వరాలయంలో ఉప్పుతో శివలింగం మధ్యలో ఓం వేసి చుట్టూ దీపాలు వెలిగించడం ఆకట్టుకుంది. భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



శివలింగం చుట్టూ దీపాలు వెలిగిస్తున్న మహిళలు

నాగలాపురంలో..

నాగలాపురం: నాగలాపురంలో టీడీడీ అనుబంధంలో ఉన్న ప్రముఖ శ్రీవేదవల్లి సమేత శ్రీవేదనారాయణస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపాన్ని శాస్త్రోక్తంగా వెలిగించారు. సాయంత్రం 6.30 గంటలకు ఆలయం ఎదురుగా ఆలయ అధికారులు కార్తీక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దేదీప్యం.. చుక్కాణి ఉత్సవం

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా చుక్కాని ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి



విశేషాలంకరణలో స్వామి,అమ్మవార్లు



దేదీప్యంగా వెలుగుతున్న చుక్కాని చెట్టు





హాజరైన భక్తులు, చుక్కాణి ఉత్సవం సందర్భంగా ఆలయంలో పూజలు

టీఆర్‌సీఎంఏ అధ్యక్షుడిగా రమేష్



కార్యక్రమంలో పాల్గొన్న వ్యాపారులు, అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి టెక్స్‌టైల్స్ అండ్ రెడీమేడ్స్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా పేర్ల రమేష్‌బాబు నియమితులయ్యారు. పట్టణంలోని భరద్వాజతీర్థంలో ఆదివారం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడిగా దొంతు వెంకటసుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా స్వరూప్, ఉప కార్యదర్శిగా గంజి వెంకటేష్, సహ ఉపకార్యదర్శిగా గంజి మునికృష్ణ, కోశాధికారిగా ముచ్చేలికార్తీక్, పీఆర్వోలుగా సుమంత్‌కుమార్, బండారు పార్థసారథిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్తీక వన భోజన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న పవిత్రారెడ్డి

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి మండలం పెనుబాక ఎస్సీకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అంకమ్మ ఆలయానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి ఆదివారం రూ.10 వేలు విరాళంగా అందజేశారు. పవిత్రారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్, సుబ్బారావు, రామారావు, శేషయ్య కలిశారు. ఆలయ నిర్మాణం విషయమై తెలియజేయగా ఆమె ఈ విరాళం అందజేశారు. గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో అడిషనల్ చీఫ్ సెక్రటరీ

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం రాష్ట్ర అడిషనల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఈవో కేఎస్ రామారావు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తిసన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. బియ్యపు పవిత్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జల వినాయకునికి వెండి ఉరువులు



వెండి ఉరువులు అందజేస్తున్న దాతలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధం జల వినాయకస్వామివారికి ఆదివారం బెంగళూరుకు చెందిన కిషోర్ అమర్‌నాథ్, కుటుంబ సభ్యులు రూ.1.12లక్షల విలువైన వెండి ఉరువులను వితరణగా అందించారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉరువులను స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణ ముప్పు

నారాయణవనం: ప్లాస్టిక్‌ను అవసరాలకు మించి వాడడంతో పర్యావరణానికు ముప్పు ఏర్పడుతుందని శ్రీభారత్ సోషల్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కీళగరంలో మహిళలకు అవగాహన కల్పిస్తూ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షురాలు భారతి, జాయింట్ సెక్రటరీ రేణుక మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోకుంటే భవిష్యత్తు తరాలు ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. చివరిగా పర్యావరణాన్ని కాపడుతాం అని ప్రతిజ్ఞ చేశారు.

మండల సమావేశం రేపు

పుత్తూరు: పుత్తూరు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10–30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మునివేలు అధ్యక్షతన జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల అధికారులు విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు.



తిరుమల పర్యటనకు విచ్చేసిన భారత ప్రధాని మోదీకి రేణిగుంట విమానాశ్రయంలో సాదర స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, చిత్రంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు



కోఆప్షన్ సభ్యుడు హసన్ సాహెబ్‌ను సన్మానిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

రేణిగుంట: పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సముచిత స్థానం కల్పిస్తారని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. రేణిగుంట షాదీమహల్‌లో ఆదివారం మండల కోఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన హసన్ సాహెబ్ ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ మండల కోఆప్షన్ సభ్యుడు సుభాన్ రాజా మృతి పార్టీకి తీరని లోటని, ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఆయన మృతితో ఖాళీ అయిన మండల కోఆప్షన్ సభ్యుని పదవిని మైనారిటీ సీనియర్ నాయకులు హసన్ సాహెబ్‌కు ఇవ్వాలని ప్రతిపాదించడంతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ సభ్యులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో రేణిగుంట మండలం వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజారిటీ ఇచ్చిందని, ఈ సారి కూడా అంతకన్నా ఎక్కువ మెజారిటీని అందించి మరోసారి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తాము నిత్యం ప్రజల్లోనే ఉంటూ నియోజకవర్గ ప్రజల కష్ట,నష్టాలలో తోడుగా ఉంటున్నామన్నారు. పార్టీ కోసం చిత్తశుద్ధిగా పనిచేసే వారికి కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జువ్వల దయాకర్‌రెడ్డి, పేరూరు మునిరెడ్డి, సర్పంచ్ నగేషం, ముద్దురాయులు, ముస్లిం మైనారిటీల సంఘం జిల్లా అధ్యక్షుడు రసూల్, ఖదీర్, రహీం, ఇరానీ ఖాదర్, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సంజీవరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నాగాలమ్మకు ఘనంగా పూజలు

శ్రీకాళహస్తి: మండలంలోని చెర్లోపల్లెలో ఆదివారం నాగాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల సొసైటీ అధ్యక్షుడు మునగాల మధుసూదన్ నాయుడు ఆధ్వర్యంలో నాగదేవతల శిల ప్రతిష్ఠ, అభిషేకం, హోమంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. పురాతన కాలం నాటి నాగులపుట్టకు చుట్టూ ప్రహరీగోడ నిర్మించి నాగదేవత విగ్రహం ఏర్పాటు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు

ఘనంగా సంకీర్తన ర్యాలీ

కేవీబీపురం: మండల కేంద్రంలో ఆదివారం హిందూ సమ్మేళన నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గోవింద భక్తులు భారీగా తరలివచ్చారు. ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనంలో హిందూ ధర్మంపై పలువురు ఉపన్యసించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గవర్లకృష్ణయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గోవింద నామ స్మరణతో మండల కేంద్రం మార్మోగింది. నేతలు నందకుమార్, మాధవీరెడ్డి, దేగా సుబ్రమణ్యం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



కేవీబీపురంలో ర్యాలీ